# అల్లరి

ALLARI



## మీకు తెలుసా?

ఎలక్ట్రిక్ లైట్‌ను 'బల్బ్' అనే పేరు ఎలా వచ్చిందో తెలుసా? సరిగ్గా గమనిస్తే, ఈ బల్బ్.. ఉల్లిగడ్డ ఆకారంలోనే కనిపిస్తుంది. అయితే, యూరప్ దేశాల్లో ఉల్లిపాయ ఆకారాన్ని అనాది నుంచీ 'బల్బ్' అనే సంభోదిస్తారు. అదే ఆకారంలో తయారైన ఎలక్ట్రిక్ లైట్‌ను కూడా 'బల్బ్' అని పిలవడం మొదలుపెట్టారు.



## పూరించండి

బొమ్మల ఆధారంగా ఖాళీలను పూరించండి.



_og



_oll

## పెద్దల మాట



సానుకూల
ఆలోచనలు
ఉన్నవారికి..
ఆనందం నీడలా
వెంటే ఉంటుంది.
- గౌతమ బుద్ధుడు

## తేడాలు కనిపెట్టండి





ఒకేలా కనిపిస్తున్న ఈ రెండు చిత్రాల్లో 6 తేడాలున్నాయి. అవేంటో కనిపెట్టండి.

## హిందీ కథ

# జోతిష్కం

... పత్తిపాక మోహన్

**నస్రుద్దీన్‌కు** నవాబుకు దోస్తీ! అమీరు – గరీబు అయినా.. ఇద్దరికి ఒకలంటె ఒకలకు పాయిరం. నవాబ్ సాబ్ ఒకపారి జోతిష్కులందర్ని పిలిశిండు. ''ఇగో! నేను ఎప్పుడు సచ్చిపోతనో కరెక్టుగ శెప్పుండ్లి! శెప్పినోళ్లకు ఇనా ఇత్త!'' అన్నడు. ఒకలు.. ''ఇంకో అయిదేండ్లు!'' అన్నరు. ఇంకో ఆయినె.. ''పదేండ్లు!'' అన్నడు. ఇంకో ఇకమతులోడు.. ''నూరేండ్లు బతుకుతవు!'' అంట అన్నడు. ''ఆ సాలు సాలు.. మా జెప్పచ్చిండ్లు! అన్ని అవద్దాలే! నస్రుద్దీన్.. నువ్వు జెప్పు అంట అన్నడు నవాబ్ సాబ్! నస్రుద్దీన్ నవ్వుకుంట.. ''మాపటీలి కలల అప్సర కనిపిచ్చింది. నవాబు, నేను ఒక్కపారే సచ్చిపోతమని శెప్పిది!'' అంట శెప్పి.. తప్పించుకున్నడు నస్రుద్దీన్.



## పూరించండి

- కిరీటం ఉంటుంది. కానీ, రాజు కాదు. నాట్యం చేస్తుంది. కానీ, మయూరి కాదు?

  **- నాగుపాము**

- రోజుకో ఆకారం మారుస్తాడు. చివరికి నిండు సున్నా అవుతాడు?

  **- చంద్రుడు**

- మూత తెరిస్తే, ముత్యాల పేరు?

  **- దంతాలు**

## టంగ్ ట్విస్టర్స్

Zebras zig
and zebras zag.

## పద్యం - భావం

**పని తొడవులు వేరు బంగారమొక్కటి**
**పరగ ఘటలు వేరు ప్రాణమొక్కటి**
**అరయ తిండ్లు వేరు ఆకలి యొక్కటి**
**విశ్వదాభిరామ! వినుర వేమ!**

**తాత్పర్యం:** స్వర్ణకారుని చేతిలో ఎన్నో రకాల ఆభరణాలు రూపొందుతాయి. కానీ, వాటికోసం వాడే మూల వస్తువు బంగారం ఒక్కటే. అలాగే.. శరీరాలు వేరువేరు కానీ, వాటిలో కదలాడే ప్రాణం ఒక్కటే. ఆహారాలు అనేకమైనా.. వాటిని కోరే ఆకలి మాత్రం ఒక్కటే!